ప్రజాశక్తి

బుధవారం 25 జనవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

వేగంగా గృహ సారధుల ఎంపిక



తాడికొండ సమావేశంలో పాల్గొన్న గృహ సారధులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా 2019లో వైసిపి ప్రభుత్వం నియమించిన వాలంటీర్ల వ్యవస్థకు అనుబంధంగా పార్టీ పరంగా నూతనంగా గృహ సారధులు నియామక ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఒక్కొ సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు నియమించేందుకు ఇప్పటికే అభ్యర్థుల పేర్లను ఎమ్మెల్యేలు ఇప్పటికే సిద్ధం చేశారు. ప్రతి వాలంటీర్‌కు అనుబంధంగా కూడా మరో ఇద్దరిని నియమించేందుకు వీలుగా అధికార పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రతిపాదనలు అందచేశారు. ప్రతి 50 కుటుంబాలకు ఇద్దరు పార్టీ గహ సారథులు (పార్టీ వాలంటీర్లు) ను, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు వాలంటీర్లను ఎంపిక చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల్లోని కీలక నేతలు ఈ జాబితాల రూపకల్పన చేశారు. తాడికొండలో కత్తెర సురేష్‌కుమార్, రేపల్లెలో ఎంపి మోపిదేవి రమణ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు చేశారు. మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సూచించిన వారికి అవకాశం ఇచ్చారు.

ఉమ్మడి జిల్లాలో 14 లక్షల కుటుంబాలు ఉన్నాయి. దాదాపు 28 వేల మంది రాజకీయ వాలంటీర్లు నియమితులు కానున్నారు. వీరితో పాటు జిల్లాలోని జిల్లాలో 1400 సచివాలయాలకు ఒక్కొ సచివాలయానికి ముగ్గురు చొప్పున 4200 మంది కన్వీనర్లుగా నియమితులు కానున్నారు.

32 వేల మందికి రాజకీయ ఉపాధి

ఇందులో భాగంగా ప్రతి 50 కుటుంబాలను ఒక క్లస్టరుగా తీసుకుంటారు. ప్రతి క్లస్టరుకు ఇద్దరు వైసిపివాలంటీర్లు, వీరిలో ఒక మహిళ, ఒక పురుషుడు ఉంటారు. సచివాలయానికి ముగ్గురు చొప్పున నియమించే కన్వీనర్లు ముగ్గురు కాగా వీరిలో ఒక మహిళాఉండాలని నిర్ణయించారు. ఒకవైపు ఎమ్మెల్యేలు గడపగడపకు తిరుగుతుండగా కొత్తగా నియమితులయ్యే వాలంటీర్లు, కన్వీనర్లు కూడా ఇదే కార్యక్రమంలో విడిగా పాల్గొంటారు. పోలింగ్ బూత్ కమిటీలకు బలమైన నెట్ వర్కును ఏర్పాటులో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టారు. వాలంటీర్లకు ప్రభుత్వం వేతనాలు ఇస్తుండగా గృహ సారధులకు, అదనపు వాలంటీర్లకు మాత్రం పార్టీ నాయకత్వం వేతనాలు ఇస్తుందని తెలిసింది.

టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలపై పెత్తనం చేసిన జన్మభూమి కమిటీల తరహాలోనే వైసిపి ప్రభుత్వం కూడా పేర్లు మార్చి ఈ తరహా నియామకాలకు సిద్ధపడింది. వైసిపి పాలనలో ఇప్పటి వరకు ఉన్న పరిస్థితికి భిన్నంగా టిడిపి పాలనలో మాదిరిగానే కొత్తగా రాజకీయ వాలంటీర్లు, కన్వీనర్లు నియామకం ద్వారా ప్రభుత్వ వేతనాలతో పనిచేస్తున్న వాలంటీర్ల, సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు శిరోభారం పెరగనుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పని చేసేందుకు వీలుగా పోలింగ్ బూత్ కమిటీల తరహాలోనే గృహ వారధులు నియామకం జరుగుతోందని వైసిపి నాయకులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు సచివాలయ సిబ్బంది ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కాగా ఇక మీద రాజకీయ పరమైన సిఫార్సులతో ఈ పథకాలు అమలయ్యే అవకాశం ఉంది. గతంలో ఇదే రీతిలో జన్మభూమి కమిటీలు టిడిపి ప్రభుత్వానికి అప్రతిష్ట తీసుకువచ్చిపెట్టాయి. ఈ నేథ్యంలో సంక్షేమ పథకాల అమలులో కొత్తగా ఎటువంటి సమస్యలు వస్తాయోనని అధికారులు భయపడుతున్నారు.



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపటి ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

పోస్టర్ ఆవిష్కరణలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా, తాడేపల్లి

మద్దతు ధరల చట్టం, ఇతర రైతు సమస్యల పరిష్కారం కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట, గుంటూరు జిల్లా కేంద్రమైన గుంటూరులో గురువారం నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో ఉన్న ప్రజాసంఘాల కార్యాలయంలో, తాడేపల్లిలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలరావు, శివశంకరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలని కోరారు. విద్యుత్ బిల్లును వెనక్కు తీసుకోవాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిస్తాన్ మోర్చ నాయకత్వంతో చర్చించి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు, కౌలురైతులకు, వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్యంలో నెలకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను రైతులు తిప్పికొట్టాలని, పై అంశాలపై నిర్వహించే ర్యాలీలో రైతులు, కౌలురైతులు, కూలీలు, అన్ని రంగాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నరసరావుపేటలో ర్యాలీ స్థానిక మార్కెట్ యార్డు నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ఉంటుందని, గుంటూరులో ర్యాలీ ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుందని వివరించారు. నరసరావుపేట పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు గద్దె చలమయ్య, జె.శివశంకరరావు, కె.రామారావు, జి.బాలకృష్ణ, వై.రాధాకృష్ణ, రామారావు, టి.సుబ్బయ్య, ఎం.నరసింహారావు, బి.వెంకటేశ్వర్లు, కె.సాంబయ్య, బి.నాగేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వర్లు, బి.నరసింహారెడ్డి, సాంబశివరావు, ఎం.పచ్చిరెడ్డి పాల్గొన్నారు. తాడేపల్లిలో డి.వెంకటరెడ్డి, కె.ఈశ్వరరెడ్డి, ఎస్‌కె పీరూసాహెబ్, ఎం.శ్రీనివాసరెడ్డి, జి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



విగ్రహాల వద్ద ఎమ్మెల్సీ, మేయర్, కమిషనర్ తదితరులు

రేపు దండి మార్చ్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నూతన తరానికి అందించడానికే 'దండి మార్చ్' విగ్రహాలను పెదకాకాని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేశామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు చెప్పారు. విగ్రహాలను గురువారం ఆవిష్కరించున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి మేయర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రజలలో స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రోత్సహించడం, సమర యోధుల త్యాగాలను నేటి తరానికి ▶ 2లో



స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో బంగారు, వెండి పతకాలు సాధించిన నాగశ్రీ చరితను జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అభినందిస్తున్న గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తదితరులు

వార్తలు లోపలి పేజీల్లో

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

గణతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై ఎస్పీ పరిశీలన

ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కవాతు రిహార్సిల్స్‌లో పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

2లో





కొండ వద్ద ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే, ఎస్పీ తదితరులు

రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలి

కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్షలో కలెక్టర్ - ఏర్పాట్లను పరిశీలించి ఎమ్మెల్యే, ఎస్పీ

ప్రజాశక్తి - నరసరావుపేట

కోటప్పకొండకు వచ్చే రహదార్లలో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. రాష్ట్ర పండుగైన కోటప్పకొండ తిరునాళ్లను వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో కోటప్పకొండలో కలెక్టర్‌తోపాటు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం ▶ 2లో

గణతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఎఆర్ అదనపు ఎస్పీ రామచంద్రరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్‌లో భాగంగా గౌరవ వందనం స్వీకరించారు. ఎఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ పర్యవేక్షణలో ఆర్.ఐ వెంకట రమణ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ఎస్పీ మాట్లాడుతూ వేడుకల రోజున రెట్టింపు ఉత్సాహంగా పరేడ్ నిర్వహించాలని చెప్పారు.

రాయపాటి వ్యాఖ్యలు సరికాదు : పుల్లారావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నర్సరావుపేట మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై చేసిన వ్యాఖ్యలు సరికాదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు ఖండించారు. ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనేది పార్టీ అధిష్టానమే నిర్ణయిస్తుందని, రాయపాటి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని చెప్పారు. అదేవిధంగా తాడికొండలో తెనాలి శ్రావణ్ కుమార్, చిలకలూరిపేటలో తిరిగి తానే పోటీ చేస్తున్నట్లు పుల్లారావు స్పష్టం చేశారు. గుంటూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనేది పార్టీ అధిష్టానమే నిర్నయిస్తుందని చెప్పారు. ఈ విషయంలో ఇప్పుడే వివాదం సృష్టించడం సరైన విధానం కాదని చెప్పారు. అదేవిధంగా తాడికొండ అసెంబ్లీ టికెట్ విషయంపై సమాధానం చెబుతూ అమరావతి రాజధాని కోసం, జిల్లా అధ్యక్షుడిగా పార్టీ కోసం తెనాలి శ్రావణ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాడికొండలో శ్రావణ్ కుమార్ తప్ప మరో వ్యక్తికి స్థానం వుండదని చెప్పారు. నర్సరావుపేట పార్లమెంట్ బరిలో తాను లేనని 2024లో తిరిగి చిలకలూరిపేట అసెంబ్లీ నుండి మాత్రమే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జీవీ ఆంజనేయలు నేను మంచి మిత్రులమని తమ మధ్య వివాదాలు వున్నయాని వస్తున్న వార్తలు కేవలం మీడియా సృష్టే అని పుల్లారావు వ్యాఖ్యనించారు.



యువగళంకు మద్దతుగా సంఘీభావ యాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ , టిడిపి జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ సర్కిల్ నుంచి హిందూ కాలేజీ కూడలి వరకు సంఘీభావ యాత్ర జరిగింది. మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆనంద్ బాబు, ఆలపాటి రాజా, టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రవణ్ కుమార్, మాచర్ల టిడిపి ఇంచార్జ్ జులకంటి బ్రాహ్మరెడ్డి, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ , టిడిపి రాష్ట్ర ఆర్గనైజ సెక్రటరీ రాజా మాస్టర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మ్యాని పాల్గొన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ విద్య, ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడం చంద్రబాబుకే సాధ్యమని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం యువతే కీలకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జాగార్లమూడి శ్రీనివాసరావు, వి. శ్రీరాంప్రసాద్,వి. శ్రీనివాస్, ఎ.అశోక్, ఎం. భారతి, పి. సమత, జి. ప్రభాకర్,శ్రీనునాయక్, జి. వాణి, వజ్జా లక్ష్మి, పఠాన్ జమీర్, అఫ్రోజ్, సౌపాటి రత్నం, ఫిరోజ్, దయారత్నం,షేక్ కరీముల్లా,ఆఫ్జాల్, గోల్డ్ రఫీ పాల్గొన్నారు.

ఖండాలు దాటిన ఒంగోలు జాతి పశువుల ఖ్యాతి

- మూడోరోజు 4 పళ్ళ విభాగంలో బల ప్రదర్శనలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎస్పి వై.రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నరసరావుపేట

మన రాష్ట్రంలో బీజం పడిన ఒంగోలు జాతి పశువుల ఖ్యాతి ఖండాలను దాటి మన రాష్ట్రంలో కంటే ఇతర దేశాలలో వృద్ధి చెందిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈనెల 22 నుండి జరుగుతున్న గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి జాతీయ స్థాయి వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలలో భాగంగా మంగళవారం మూడో రోజు నాలుగు పళ్ళ విభాగంలో బల ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ పోటీలను నిర్వహణ కమిటీ సభ్యులు ప్రారంభించగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి, అధనపు ఎస్పీ జి .బిందు మాధవ్‌లు హాజరై పలువురు ఎడ్ల జత య ం జ వ ా న ం ల న ం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్ల బల ప్రదర్శన పోటీలకు రైతుల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. మన రాష్ట్రంలో బీజం పడిన ఒంగోలు జాతి పశువులు సంఖ్య తగ్గిపోతుందని వ్యవసాయ రంగంలో పెరిగిన యాంత్రికరణ ,పెరిగిన పశు పోషణ ఖర్చులతో ఒంగోలు జాతి పశువుల పెంపకం తగ్గిపోయిందని అన్నారు. రైతులు ఒంగోలు జాతి పశువులను ఆదరించాలని సూచించారు. పోటీలు నిర్వహణకు సహకరించిన పలువురు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అభినందించారు.



మైదానంలో ప్రదర్శనగా ఒంగోలు జాతి వషభరాజం



పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎస్పి



బల ప్రదర్శన లో తలపడుతున్న ఎడ్ల జత

రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. రహదారి ప్రయాణంలో ఎలాంటి అసౌకర్యమూ కలగడానికి వీల్లేదని, వాటన్నింటినీ బాగుచేయాలని చెప్పారు. వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్తు తదితర పనులనూ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షించాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించడంతోపాటు ప్రతిఒక్కరూ శుభ్రతను పాటించేలా చూడాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనల మేరకే వాహనాలు వచ్చిపోయేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రభల ఊరేగింపు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా పలు ఏర్పాట్లను పరిశీలించారు. వీరికి తొలుత ఆలయ ఈవో వేమూరి గోపి స్వాగతం పలికారు. సమీక్షలో పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటి చైర్మన్ చుక్కపల్లి రమేష్, జెసి శ్యాంప్రసాద్, ఎఎస్పి బిందుమాధవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపు దండి మార్చ్ విగ్రహాల ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేయడం కోసం నగర పాలక సంస్థ దండి మార్చ్ విగ్రహాలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గుంటూరు నగరంలో కాకాని వై జంక్షన్ వద్ద 18 అడుగుల ఎత్తుతో జాతిపిత మహాత్మా గాంధీ, 8 శిల్పాలతో కూడిన దండిమార్చ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విగ్రహాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. పరిశీలనలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్ర బాబు, కార్పొరేటర్లు కె.రంగారెడ్డి, పి.రిహాన, ఎస్ఇ భాస్కర్, డిసిపి కోటయ్య, ఎడిహెచ్ రామారావు, షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.

ముగిసిన రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 18 నుండి 24వ తేదీ వరకూ నిర్వహించిన జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం నగరంలో కలెక్టరేట్ నుండి ఆర్టీసి బస్టాండ్ వరకూ హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి హెల్మెట్ ధరించి, వాహనం నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, పాదచారులకు వీలుగా జీబ్రా క్రాసింగ్ వద్ద వాహనాలు నిదానంగా నడపాలన్నారు.అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలన్నారు. గుంటూరు-విజయవాడ హైవేపై వాహనాలు అధిక వేగంతో నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నందున వాహన దారులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాల బారిన పడి తమ విలువైన జీవితాలని కోల్పోవద్దని కోరినేను. అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలకు జెసి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, ఆర్అండ్‌బి ఎస్ఈ నిర్మల, ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం, మోటారు తనిఖీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి- మేడికొండూరు

జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకంలో భాగంగా భూ రీ సర్వేలను మండలంలోని వెలవర్తిపాడు గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా గుంటూరు జిల్లా సంయుక్త పాలనాధికారి రాజకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని విధానం, రిజిస్టర్ నిర్వహణ , స్పందన సమస్యలు వివరాలను అడిగి పరిష్కార సూచనలు చేశారు. సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితి ప్రకారం లక్ష్యాలు పూర్తి చేయాలని జెసి రాజకుమారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి కరుణకుమార్, డిఎస్ఎల్వో నాయకులు, పలువురు విఆర్వోలు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు



మంగళగిరిలో ధర్నా చేస్తున్న నాయకులు



పెదనందిపాడులో క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

పెంచిన రోడ్ టాక్స్‌ను వెంటనే తగ్గించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వం పెంచిన రోడ్ టాక్స్ వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్ యూనియన్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రవాణా రంగంలో ఇప్పటికే గ్రీన్ టాక్స్‌ను భారీగా పెంచి భారాలు మోపారు అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో రవాణా పన్నులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కరోనా సమయంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా త్రైమాసికాల్లో పన్ను రద్దు చేయగా ఆంధ్రప్రదేశ్లో మాత్రం పన్నులు అధికం చేశారని విమర్శించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ రవాణా రంగం లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఇలాంటి రంగాలపై పన్నులు భారం పెంచడం వలన ప్రజలకు ఉన్న ఉపాధి కూడా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జెవి రాఘవులు, వై కమలాకర్, టి శ్రీరాములు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు కే ఏడుకొండలు, షేక్ సుభాని, సుబ్బారావు, బాలాజీ, షేక్ నాగుల్ మీరా, పాల్గొన్నారు. **పెదనందిపాడు:** సిఐటియు అనుబంధం, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ క్యాలెండరును మంగళవారం పెదనందిపాడులో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, డ్రైవర్లపై పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. బాడుగ కారులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలు ఆపటం సమంజసం కాదని తెలిపారు. రవాణా వాహనాలపై టాక్స్‌లు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు మండల నాయకులు డి. రమేష్ బాబు, చుక్కా యానాదులు, ఎం. రమణ, టి రామరాజు, కొత్త వెంకటశివరావు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపిఐ ధర్నా

ప్రజాశక్తి-తెనాలి

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు, డౌన్ డౌన్ మోదీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమౌతున్నాయన్నారు. బిఎస్ఎన్ఎల్, రైల్వే వంటి ప్రతిష్టాతమ్మకమైన సంస్థలను కార్పోరేట్లకు దారాదత్తం చేస్తున్నారన్నారు. దానిలో భాగంగా కార్పోరేట్ల మెప్పుకోసం విశాఖ ఉక్కును ప్రైవేటుకు కట్టబెట్టే దుర్మార్గమైన చర్యను అడ్డుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఈనెల 27న జరగబోయే కార్మిక మహా ధర్నాకు మద్దతుగా నిలవాలన్నారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రాన్ని సమిర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెరుకుమల్లి సింగారావు, ఏఐటియూసి నాయకులు రాధాకృష్ణ, బొల్లిముంత కృష్ణ, గురుబ్రహ్మం, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాశం వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

ఫిరంగిపురం: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక ఫిరంగిపురం మండలం తహసీల్దార్ కార్యాలయంలో 25వ తేదీన ఉదయం 11 గంటలకు 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ డి పద్మనాభుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారని ఎన్నికల సంఘం వారి విశిష్టతను గురించి చర్చింస్తారని తెలిపారు. ఓటర్ల దినోత్సవం సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం ఉంటుందన్నారు.

నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మాచర్ల : స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, డైరక్టర్లు ఆత్మకూరి నారాయణ, గోళ్ళ వెంకట బాలజనార్ధనరావు, ట్రాక్టరు కరీముల్లా తదితరుల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని,ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన సంఘ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. రఘు రామిరెడ్డి, జడ్‌పిటిసి మల్లుస్వామి, ఎంపిపి బూడిద మంగమ్మలు పాల్గొన్నారు.



సజ్జలను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణ వైసిపి కార్యకర్తలు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మినిస్టర్ చెల్లుబోయిన వేణుగోపాల్, నన్నపనేని ప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు నాజర్, జాఫర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	1,05,607
మిర్చి ఎగుమతి	:	88,222
మిర్చి నిల్వ	:	61,269

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 25000
నెం.5	9200 - 20000
273	9000 - 20500
341	9000 - 22000
4884	9000 - 17300
సూపర్-10	16500 - 20500
నాన్ ఎసి	
తేజ	8000 - 20000
బడిగి	9500 - 26000
దేవనూరు డీలక్స్	10000 - 23000
తాలుకాయలు	4000 - 13500

ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు రీ సైక్లింగ్

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు రీ సైక్లింగ్ ద్వారా వాటి వ్యర్ధాలతో విద్యార్థులు ఉపకరణాలను తయారు చేశారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలంలోని సుగాలి ప్రభుత్వ హైస్కూల్లో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేట్ టు క్లీన్ కార్యక్రమం పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని సుమారు 15 ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగపడే వివిధ నమూనాల ఉపకరణాలను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతకు పదును పెడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు తిరిగి ఎలా ఉపయోగించుకోవాలో ఉపకరణాలను రూపొందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నఫీజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్లాస్టిక్ రెడ్యూస్, రీయూజ్ ,రీ సైక్లింగ్ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాకాధికారి వి.వెంకటేశ్వరరావు సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి , జెరిన్ జాకబ్, జిల్లా కోఆర్డినేటర్ ,నీలోఫర్, మౌనిక, అశోక్ కుమార్, సుస్మిత, సుగాలి ఉన్నత పాఠశాల హెచ్‌యం నాగరాజారావు, ఉపాధ్యాయులు పెద్దింటి వెంకట కోటేశ్వరరావు, చంద్రలీల, చట్ట శివయ్య ,మువ్వ నరసింహారావు, భారతి ,మల్లెల వెంకయ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపకరణాలను చూపుతున్న విద్యార్థులు

బీసీ సంక్షేమ సంఘంలోకి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల

ప్రజాశక్తి -మంగళగిరి:మంగళగిరిలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మంగళవారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘంలో చేరారు. ఆమె నివాస గృహంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘంలో ఆమె చేరారు. ఈ సందర్భంగా శంకర్రావు కాండ్రు కమలకు సంఘం కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు రాజకీయంగా తమ హక్కులను పూర్తిగా పొందలేక పోతున్నారని, రాజకీయ పార్టీలు బీసిలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తూ పదవులను మాత్రం అగ్ర కులాలకే కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరారావు, జిల్లా అధ్యక్షులు పి.మహేష్, జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ కె. స్వాతి, నాయకులు వి. శ్రీనివాసరావు, వి. మాధవరావు, టి.కిరణ్ పాల్గొన్నారు.

విదార్థులు మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-తాడేపల్లి: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజయవాడ నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో రాజధాని గ్రామంలోని పెనుమాక జిల్లాపరిషత్ హైస్కూల్లో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ జి.శేఖర్‌బాబు మాట్లాడుతూ తాత్కాలిక సంతోషం కోసం విద్యార్థులు దీర్ఘకాలిక సంతోషాన్ని వదులుకుంటున్నారని చెప్పారు. మత్తు పదార్థాలు మనిషి జీవితాన్ని పతన స్థాయికి తీసుకెళ్తాయని హెచ్చరించారు. విద్యార్థులు మంచిగా చదువుకుని అటు కుటుంబానికి ఇటు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధాయులు పూర్ణచంద్రశేఖరరావు, విద్యా కమిటీ చైర్మన్ ఎస్‌కె సుబాని, జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్, రత్నకుమారి, జి.బేబి, ఎం.అన్నమణి, కిరణమయి తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య చౌదరికి నివాళి

ప్రజాశక్తి - చేబ్రోలు:ఉమ్మడి రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి, సంగం డెయిరి మాజీ చైర్మన్ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 29వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తనయుడు మాజీ ఎమ్మెల్యే , సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఉదయం చింతలపూడి స్వగ్రామంలో వీరయ్య చౌదరి స్మృతి వనం (సమాధికి),చెరువు దగ్గర,పొన్నూరు మార్కెట్ సెంటర్ దగ్గర, వడ్లమూడి సంగం డెయిరిలో విగ్రహాలకు, చేబ్రోలు నారాకోడూరు మధ్య వీరయ్య చౌదరి స్థూపం వద్ద, నిడుబ్రోలు పిబియన్ కాలేజ్ రోడ్డులో వీరయ్య చౌదరి, పరిటాల రవి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. చింతలపూడిలో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి కళ్యాణ మండపంలో డివిసి హాస్పిటల్ ,రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. నారాకోడూరు సెంటరులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమమునులో పాల్గొని పేదలకు మరియు గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు. అనంతరం నారాకోడూరు నుండి సంఘం డైరీ వరకు టిడిపి కార్యకర్తలు ,నాయకులు ఏర్పాటు చేసిన ర్యాలీ లో పాల్గొన్నారు కార్యక్రమంలో పాడి రైతులు, ధూళిపాళ్ళ కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సత్తెనపల్లి రూరల్: క్షీర విప్లవంలో కీలకపాత్ర పోషించి సంగడైరీని స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి అని మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు పేర్కొన్నారు. సంఘం డైరీ మాజీ చైర్మన్ ధూళిపాళ్ల వర్ధంతి కార్యక్రమం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ సంగండైరీ పాలశీతలీకరణ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. . అనంతరం భట్లూరు గ్రామంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర , సంగం డైరీ మాజీ చైర్మన్ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న దూళిపాళ్ల నరేంద్రకుమార్



విద్యార్థులకు బహుమతి అదజేస్తున్న ఎంపీపీ బి.పద్మావతి

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కొల్లిపర

గ్రామీణ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించుటకు దోహదపడతాయని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం అవుతురామిరెడ్డి మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలలో విజేతలైన జట్టులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించిన వివేక విద్యాసంస్థల డైరెక్టర్ వీర నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కోకో పోటీలో వివేక విద్యాసంస్థలకు ప్రథమ స్థానం, క్రికెట్ పోటీలో కొల్లిపరకు చెందిన హెూలీ క్రాస్ స్కూలు విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందారని అవుతరామిరెడ్డి మెమోరియల్ క్లబ్ సెక్రటరీ బొమ్మరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుతూ రామిరెడ్డి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ అవుతూ కృష్ణారెడ్డి , వివేక విద్యా సంస్థల డైరెక్టర్ వీరనారాయణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. వివరాలు ప్రకారం పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం గొల్లపాడు గ్రామానికి చెందిన వంగేపల్లి నాగేశ్వరరావు తన భార్య మంగమ్మతో ద్విచక్ర వాహనంపై గుంటూరు బంధువుల ఇంటికి సోమవారం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భార్య, భర్తలు ఇరువురు ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలోని మేడికొండూరు మండలం పాలడుగు ఆటో సమీపంలో ఎదురుగా వస్తున్న ప్రయాణికుల ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో నాగేశ్వరరావు తీవ్ర గాయాలయ్యాయి, స్థానికులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మంగళవారం బంధువులకు అప్పగించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ, ఉపాధ్యాయులు

చెకుముకి విజేతలకు ఎమ్మెల్సీ అభినందన

ప్రజాశక్తి - నాదెండ్ల

కడపలో ఇటీవల నిర్వహించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం సాధించిన మండలంలోని గణపవరం జెడ్‌పి పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అభినందించారు. జట్టు సభ్యులైన నాగ యస్వంత్, సాత్విక, కార్తీకరెడ్డికి ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. వీరితోపాటు హెచ్‌ఎం సత్యనారాయణ, శిక్షణిచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణను సత్కరించారు. జెవివి జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు, డివిజన్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, చుక్కా విన్సెంట్‌పాల్, రాజబాబు, గురులింగం పాల్గొన్నారు.



సత్కారం పొందుతున్న పొన్నం కోటయ్య

సీనియర్ ఓటరుకు సన్మానం

ప్రజాశక్తి - ముప్పాళ్ల

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని నార్నెపాడుకు చెందిన 101 ఏళ్ల పొన్నం కోటయ్యను తహశీల్దార్ భవానీ శంకర్ మంగళవారం తన కార్యాలయంలో సత్కరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రలోభాలకు లోనవకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిటి లక్ష్మీప్రసాద్, ఆర్‌ఐ కపిల్‌దేవ్, వీఆర్వోలు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

మండల స్థాయి క్విజ్‌లో బ్రహ్మనాయుడు జెడ్‌పి విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - కారెంపూడి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాలలో మండలస్థాయి క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించగా 90 మంది పాల్గొన్నారని హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల ప్రథమ స్థానంలో, ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల రెండో స్థానంలో, ఏపీ మోడల్ స్కూల్ మూడో స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలకు వరుసగా రూ.1500, రూ.వెయ్యి, రూ.500 నగదు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. వీరితోపాటు పోటీల్లో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని, వీటిని గణతంత్ర దిన్సోవాల్లో ప్రదానం చేస్తామని తెలిపారు.

కష్టంగా ఇళ్ల నిర్మాణం

లే అవుట్‌ల పరిశీలనకు వెళ్లిన నాయకుల వద్ద లబ్ధిదార్ల ఆవేదన

ప్రజాశక్తి-క్రోసూరు



పరిశీలనలో పాల్గొన్న నాయకులు

ఇళ్ల స్థలాల లే అవుట్‌లో ఒక్క రోడ్డయినా లేకపోవడంతో ఇంటి నిర్మాణం కష్టంగా ఉంటోందని, పైగా ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్షా 80 వేలతో నిర్మాణం పూర్తవడం కష్టమని లబ్ధిదారులు వాపోతున్నారు. మండల కేంద్రమైన క్రోసూరులోని ఇళ్ల నిర్మాణ లే అవుట్‌ను సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ 500 మందికి పైగా ఇళ్ల స్థలాలకు ఎంపిక చేసిన 400 మందికే పట్టాలిచ్చారని, 120 మందికి ఇళ్లు మంజూరు చేశారని చెప్పారు. వీటిల్లో 35 ఇళ్లకు శ్లాబులు వేశారని, 70-80 ఇళ్లు పునాది దశలోనే ఉన్నాయని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణం పూర్తికి రూ.ఆరేడు లక్షలవుతాయని, ఈ సాయాం పెంచాలని లబ్ధిదార్లు కొరుతున్నారని చెప్పారు. దీనికితోడు ఇటీవల కాలంలో బిల్లులు సైతం మంజూరువడం లేదని పలువురు లబ్ధిదార్లు వాపోయినట్లు తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో డి.వెంకయ్య, ఎస్‌కె ముస్తఫా పాల్గొన్నారు.

ట్రాక్టర్ల ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రైతులు, నాయకులు

మద్దతు ధరల హామీ చట్టం, రైతులపై కేసులు, ఇతర వ్యవసాయ సమస్యలపై ఢిల్లీలో పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం హామీనిచ్చిందని, అయితే వాటిని పూర్తిగా విస్మరించిందని సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలపై ఈనెల 26న జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు పోస్టర్‌ను పిడుగురాళ్లలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీ ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని, రుణ విమోచన చట్టం తేవాలని, పంటలన్నింటనీ మద్దతు ధరలు కల్పించాలని కోరారు. వృద్ధులైన వ్యవసాయ కార్మికులకు కనీసం రూ.5 వేలు పింఛను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నిర్వహించే ర్యాలీలో రైతులు, కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, రైతులు జి.పూర్ణయ్య, వెంకటేశ్వర్లు, ఎం.కాటంరాజు, ఎం.వెంకటేశ్వర్లు, శివరాం, కోటయ్య, వెంకటేశ్వరరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

పొలానికి వెళ్లకుండా అడ్డగించలేదు..

డొంక పోరంబోకు స్థలం ఆక్రమణ ఫిర్యాదుపై తహశీల్దార్ విచారణ

ప్రజాశక్తి - కారెంపూడి



స్థల ఆక్రమణపై విచారణ చేస్తున్న తహశీల్దార్ శ్రీనివాసరావు

వివాదాస్పదంగా మారిన డొంక పోరంబోకు స్థలం ఎలాంటి ఆక్రమణకూ గురి కాలేదని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రమైన కారెంపూడిలోని 393 సర్వే నంబర్‌లోని 1.95 సెంట్లు పోరంబోకు స్థలాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. కారెంపూడికి చెందిన ముత్యాలంపాటి మల్లికార్జునరావు, పద్మ సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టరేట్ వద్ద పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. పొలానికి వెళ్లే బాట ఆక్రమణకు గురైందని, పొలాలకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని కలెక్టర్‌కు వీరు ఫిర్యాదు చేశారు. దీనిపై నివేదికివ్వాలని తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించడంతో తహశీల్దార్ పరిశీలనకు వచ్చారు. పొలాల్లోకి ఎవరు రానివ్వడం లేదని ఫిర్యాదుదారులైన మల్లికార్జునరావు, పద్మను అడిగారు. పొలం బాటేమీ ఆక్రమణకు గురి కాలేదు కదా? అని ప్రశ్నించారు. భవిష్యత్తులో పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఇబ్బందిగా ఉంటుందనే ఉద్దేశంతో ఫిర్యాదు చేశామని వారు చెప్పారు. విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉన్నాయని తెలిపారు. అయితే ఆక్రమణకు గురికాకుండా చూస్తామని తహశ్శల్దార్ చెప్పారు. ఆ బాటలో విద్యుత్ స్తంభాలు, తీగలు ఉన్నాయని, వాటిని విద్యుత్ శాఖ అధికారులు తొలగించాలని ఆదేశించారు.

వీరయ్యచౌదరి, పరిటాల రవికి వైవి ఆంజనేయులు నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



రెంటపాళ్లలో వీరయ్య చౌదరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైవి ఆంజనేయులు

క్షీర విప్లవంలో కీలకపాత్ర పోషించి సంగం డెయిరీని స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించిన వ్యక్తి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి అని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు కొనియాడారు. సంఘం డెయిరీ మాజీ చైర్మన్ వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండలంలోని రెంటపాళ్ల సంగం డెయిరీ పాలశీతలీకరణ కేంద్రంలో మంగళవారం నివాళులర్పించారు. వీరయ్య చౌదరి విగ్రహానికి వైవీ ఆంజనేయులు పూలమాలలేశారు. అనంతరం భట్లూరులో వీరయ్యచౌదరి, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి సభలో పాల్గొని వారి విగ్రహాలకు పూలమాలలేశారు. సంగం డెయిరీ డైరెక్టర్ పి.శేషగిరి కుమారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎ.సాంబయ్య, మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, సర్పంచ్ ఇ.రామారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎం.రామచంద్రరావు, రెంటపాళ్ల పాల సొసైటీ అధ్యక్షులు సిహెచ్.కృష్ణారావు, జి.వెంకటరావు, ఎల్.గజానన, ఎం.గంగాధర్, సంఘం డెయిరీ సీనియర్ మేనేజర్ ఆదినారాయణ, ఎం.సుబ్బారావు, ఎం.నరసింహారావు, జె.రమణ, పి.సుబ్బారావు, పి.యతిష్ పాల్గొన్నారు

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక పల్నాడు రోడ్డులోని సంగం డెయిరీ పాల శీతలీకరణ కేంద్రంలో వీరయ్యచౌదరి చిత్రపటానికి మేనేజర్ టి.వీరేంద్రకుమార్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఎ.రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో పరిటాల రవీంద్ర వర్ధంతి సభ నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు రమేష్, నాయకులు బి.గోపాల్‌రావు, సత్యం, అజ్మల్లా, జి.బాబురావు, వి.సురేష్, షేక్ ముంతాజ్, ఎస్.కృష్ణకుమారి పాల్గొన్నారు.



సిహెచ్ శైలజ, వి.హరితబాయి

బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు ధనలక్ష్మి విద్యార్థినులు

ప్రజాశక్తి-ఈపూరు

బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు మండలంలోని ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థినులు సిహెచ్ శైలజ, వి.హరితబాయి ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పోటీలో వీరు ప్రతిభ చూపి వర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపాల్ చుండు వెంకట్రావు తెలిపారు. ఈనెల 27-30 తేదీల్లో చెన్నయ్‌లోని బిఎస్ అబ్దుల్ రహమాన్ క్రెసెంట్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, ఎం.సురేష్ అభినందించారు.



ఎంపికైన జిల్లా జట్టుతో కోచ్‌లు

కరాటే జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే బాల, బాలికల జిల్లా జట్లు ఎంపికను పట్టణంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 150 మంది హాజరవగా పోటీలను డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రగతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చయ్య, కరస్పాండెంట్ పద్మజ, కరాటే జిల్లా కార్యదర్శి రాంబాబు, పీడీ డి.కోటేశ్వరరావు, కోచ్ హసీనా పాల్గొన్నారు.

టెన్త్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

హాస్టల్ విద్యార్థులపై సమీక్షించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత నూరు శాతం ఉండేలా సంబంధిత వెల్ఫేర్ ఆఫీసర్స్, హాస్టల్ వార్డెన్లు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్లు వార్డెన్లతో కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 78 ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లో 4260 మంది విద్యార్థులున్నారని, వారిలో 344 మంది పదోతరగతి విద్యార్థులున్నారన్నారు. వీరంతా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. టెన్త్ పరీక్షలకు రెండు నెలల సమయం మాత్రమే ఉందని, సీనియర్ టీచర్స్ ద్వారా పరీక్షలకు అవసరమైన స్టడీ మెటిరియల్‌ను అందిస్తే ప్రింట్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన డైట్ అందించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో విద్యార్దులు పెద్ద సంఖ్యలో చేరేలా సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు హాస్టల్స్‌లో ట్యూటర్ లేని చోట నియమించుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరుకు అవసరమైన డివైజెస్ కొనుగోలు చేయాలన్నారు. ప్రతి నెలలో హాస్టల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్, ప్రతి మూడు నెలలకొకసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. రానున్న పదవ తరగతి ఫైనల్ పరీక్షలను దృష్టిలో వుంచుకొని హాస్టల్ వెల్ఫేర్ అధికారులు రాత్రి పూట హాస్టల్స్ లోనే నిద్ర చేయాలని, స్పెషల్ ఆఫీసర్లు వసతి గృహాలు తనిఖీ చేసి వారికి అందిస్తున్న విద్య, పౌష్టికాహారం, మౌళిక వసతుల కల్పన తదితర అంశాలలో ఉన్న లోపాలను గుర్తించాలన్నారు. సమావేశంలో సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధు సూధనరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి మహమ్మద్ ఘని, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సారెడ్డి, డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ హనుమంతరావు, వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఫిబ్రవరి ఆఖరుకు అందుబాటులోకి గాంధీపార్క్

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు : గాంధీ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, ఫిబ్రవరి నెలాఖరుకు ప్రజలకు అందుబాటులోకి తేవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎస్ఇని ఆదేశించారు. మంగళవారం కమిషనరు గాంధీ పార్క్ అభివృద్ధి పనులను తనిఖీ చేసి ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పార్క్ పనుల పురోగతిపై ఎస్ఇ, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పార్క్‌లో ఇప్పటివరకు వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ప్లే ఎక్విప్మెంట్స్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశార న్నారు. మెయిన్ గేటు ఆర్చి పనులు కూడా వేగంగా జరుగుతున్నా గ్రానైట్ పనులు మందకొడిగా సాగుతున్నా యని, అదనపు కార్మికులను ఏర్పాటు చేసుకొని, పనులను త్వరితగతిన చేపట్టాలని కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. డైనోసార్ థియేటర్ పనులు కూడా ప్రారంభిం చాలని, పనులు జరిగిన ప్రాంతాల్లో లాన్ వేయడానికి చర్యలు తీసుకోవలని ఏడిహెచ్ ని ఆదేశించారు. మెయిన్ గేటు నుండి పార్క్ లోపలికి వచ్చే మార్గంలో రోజ్ గార్డెన్, లాన్‌తో ఆకర్షణీయంగా తయారు చేయాలని, అలాగే పార్క్‌లో సెల్ఫి పాయింట్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్, స్టాల్స్, మరుగుదొడ్ల ఏర్పాటు పక్కాగా చేపట్టాలన్నారు.

శుభం నిర్వాహకులకు వినియోగదారుల ఫోరం చీవాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అనివార్య కారణాల వల్ల పెళ్లి వాయిదా పడినప్పుడు కళ్యాణ మండపానికి చెల్లించిన అడ్వాన్స్ తిరిగి అడ్వాన్స్ చెల్లించిన వ్యక్తికే ఇచ్చేయాలని రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెస్సెల్ కమిషన్ తీర్పు చెప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన గుమ్మడి సుబ్బారావు తన కుమార్తె వివాహం కోసం 2017 నవంబరు 30న గుంటూరు రింగ్ రోడ్ లోని శుభం కన్వెన్షన్ సెంటర్ ను బుక్ చేసారు. అందుకు అడ్వాన్స్ గా 18 వేలు జిఎస్‌టితో కలిపి లక్షా 18 వేల రూపాయలు చెక్ ను శుభం కన్వెన్షన్ కు అందచేసారు. అయితే ఏప్రిల్ 24,2018 మంగళవారం పెళ్ళిళ్ళ కు అనుకూలం కాదని తెలిసి, వివాహ తేదీని ఏప్రిల్ 18, 2018 కి మార్చమని 4 రోజుల వ్యవధిలోనే శుభం కన్వెన్షన్ వారిని కోరారు. అయితే అప్పటికే ఆ తేదీ మరొక వివాహం కు బుక్ అయ్యింది. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ గా తాను చెల్లించిన లక్షా 18 వేలు తిరిగి తనకు చెల్లించాలని గుమ్మడి సుబ్బారావు, శుభం కన్వెన్షన్ సెంటర్ యజమాని డాక్టర్ కొండబోలు వరప్రసాద్‌ను కోరగా అందుకు ఆయన నిరాకరించారు. అడ్వాన్స్ తిరిగి ఇచ్చేది లేదని మొండికేసారు. ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవటంతో, గుమ్మడి సుబ్బారావు తనకు జరిగిన అన్యాయాన్ని గుంటూరు జిల్లా వినియోగ దారుల ఫోరం లో పిటిషన్ వేసారు. విచారణ జరిపిన కోర్టు లక్షా 18వేలు లో, 18 వేలు జిఎస్‌టిని మినహాయించి రిఫండ్ గా 50వేలు, నష్టపరిహారం రూ.5 వేలు, మెంటల్ డిప్రెషన్ కింద మరో 2 వేలు మొత్తం 57 వేల రూపాయలు గుమ్మడి సుబ్బారావుకు చెల్లించమని జిల్లా ఫోరం తీర్పు చెప్పింది. ఆ తీర్పుపై తృప్తి చెందని గుమ్మడి సుబ్బారావు రాష్ట్ర ఫోరం ను ఆశ్రయించారు. రాష్ట్ర ఫోరం 85 శాతం అనగా 85 వేలు చెల్లించమని తీర్పు ఇచ్చింది. ఇదిలా ఉండగా.. తాను జిఎస్‌టి కింద చెల్లించిన 18 వేలు శుభం కళ్యాణ మండపం వారు ప్రభుత్వానికి జమ చేయలేదని, విచారణ చేపట్టాలని పేర్కొంటూ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ విభాగానికి గుమ్మడి సుబ్బారావు ఫిర్యాదు చేయటం కొసమెరుపు.

అబార్షన్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు : అబార్షన్లు ప్రతినెలా పర్యవేక్షించాలని, డెకాయ్ ఆపరేషన్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, స్కానింగ్ సెంటర్స్ ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చట్టం అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి చట్టంపై డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ కమిటీ, జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ లింగ నిష్పత్తి వ్యత్యాసాలు ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి, ఆరోగ్య కార్యకర్తల ద్వారా సర్వే నిర్వహించి, కారణాలను విశ్లేషించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారిని ఆదేశించారు. అదేవిధంగా అబార్షన్లు ఎక్కువగా జరుగుచున్న ప్రైవేట్ ఆసుపత్రులను గుర్తించి వాటిపై సమగ్ర విశ్లేషణతో రిపోర్ట్ అందచేయాలన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలను తనిఖీ చేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కేంద్రాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లు నడపరాదని, రిజిస్ట్రేషన్ లేని వారిపై కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అదేవిధంగా లింగ నిర్ధారణ కార్యక్రమాలకు పాల్పడుతున్న స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రొత్తవి రెండు, రెన్యువల్ మూడు దరఖాస్తులకు అనుమతి మంజూరు చేశారు. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్‌కి నమోదు చేసుకున్న 12 ఏఆర్‌టీ కేంద్రాలకు, రెండు సరోగసీ కేంద్రాలకు అనుమతి మంజూరు చేశారు.సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, ఐసీడీఎస్ పీ.డీ మనోరంజని, డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీమెంబర్ అప్రాప్రియేట్ కమిటీలోని వివిధ శాఖల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ :జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం పెదనంది పాడులో సంఘం మండల అధ్యక్షురాలు తెలగతోటి వెంకాయమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. భవన నిర్మాణానికి అవసరమైన సిమెంటు, ఇసుక, ఇనుము ధరలు విపరీతంగా పెరిగినందువల్ల ప్రభుత్వం కేటాయించే రూ.1,80,000 పునాది వరకు మాత్రమే సరిపోతున్నాయని, అందువలన ప్రభుత్వం ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. సిపిఎం సర్వేలో ప్రజలు పలు సమస్యలు తెలిపారన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, తాగునీరు, వాడుకనీరు వాసన వస్తున్నాయని, ఎస్సీ కాలనీలలో రోడ్ల సౌకర్యం లేకుండా ప్రజల ఇబ్బంది పడుతున్నారని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించవలసిందిగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ షేక్ మహబూబ్ సుభాని ఎంపీడీవో కార్యనిర్వాహణాధికారి కె స్వామి రెడ్డి నీ కలిసి వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, దొప్పలపూడి రమేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మద్దూరి రమణ, సభ్యులు టి రామరాజు, చుక్కా యానాదులు, కొత్త వెంకటశివరావు పాల్గొన్నారు.

జనసేన వైపు కన్నా చూపు?

బిజెపికి అనుచరులు గుడ్‌బై



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ త్వరలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి జనసేన పార్టీలో చేరతారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న లక్ష్మీనారాయణ ఈ నెల 26న భాజపాకు రాజీనామా చేస్తారని ప్రచారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం భీమవరంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి కూడా ఆయన గైర్హాజరు అయ్యారు. ఇటీవల జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశానికి హాజరు కాలేదు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన కొంత కాలంగా అసంతృప్తితో ఉన్నారు. పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరతారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో ఆయన అనుచరులు, పెదకూరపాడు నియో జకవర్గ బిజెపి నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తునట్టు క్రోసూరులో ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వ్యవహార శైలికి వ్యతిరేకంగా రాజీనామా చేస్తున్నట్లు జిల్లా మాజీ అధ్యక్షుడు కర్ణా సైదారావు వెల్లడించారు. సోము వైసిపికి బిజెపిని తాకట్టు పెట్టారని విమర్శించారు. సునీల్ దియోదర్ , మధుకర్‌కు పార్టీలో జరుగుతున్న అన్ని విషయాలను చెప్పామని, అయినా చర్యలు తీసుకోలేదని వీరు ఆరోపించారు. సునీల్ ధియోధర్ మౌనం దేనికి సంకేతమని వీరు ప్రశ్నించారు. కన్నా వర్గమని కార్యవర్గ సమావేశాలకు తమను పిలవలేదని అన్నారు. సోము తన ఆస్తులను పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పెదకూరపాడు ఇంఛార్జి గంధం కోటేశ్వరరావు ఆరోపించారు. కన్నా వర్గమనే పేరుతో చాలామందిని సోము పక్కన పెట్టారని అన్నారు.

27న పొన్నూరుకు రానున్న సిఎం జగన్

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో 27న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక వివాహానికి హాజరు కానున్నారు. వైసిపి మహిళా నాయకులు పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్ రాణి కుమారుడి వివాహం సందర్భంగా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతారని అధికారులు తెలిపారు. మంగళవారం వివాహం జరగనున్న కళ్యాణమండపం, జడ్‌పి పాఠశాల గ్రౌండ్‌ను జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రూత్ రాణి, కుటుంబ సభ్యులు, తెనాలి డి.ఎస్.పి, డాక్టర్ స్రవంతి రాయ్, సీఐ బాబి, తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ చట్టం పొడిగింపు హర్షణీయం : ఎంపి సురేష్

ప్రజాశక్తి - తుళ్లూరు :ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్ళు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం హర్షణీయమని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. మంగళవారం ఉద్దండరాయునిపాలెం లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ సబ్‌ప్లాన్ చట్టం రద్దయ్యే ప్రమాదాన్ని ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తప్పించారని, చట్టం రద్దు అయ్యేవరకు ఉండకుండా గవర్నర్ అమోదంతో అర్డినెన్స్ తీసుకురావడం ఎస్సీ, ఎస్టీలకు వరంగా బావించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్, పట్టణ పేదలకు సాయం, ఎస్సీలకు వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ల జారీ చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడాన్ని కేంద్ర ప్రభుత్వం మెచ్చుకుం దన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకూడదు

ప్రజాశక్తి-గుంటూరు

వేసవిలో తాగు నీటి సరఫరాలో సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం నగరంలోని యల్.యల్.ఆర్ రిజర్వాయర్‌కు నీటిని సరఫరా చేసే సంగం జాగర్లమూడి వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంగం జాగర్లమూడిలోని రిజర్వాయర్ 1948లో నిర్మాణం ప్రారంభించి 1956లో వినియోగంలోకి తెచ్చారని, దీని ద్వారా నగరంలో నాజ్ సెంటర్‌లోని యల్.యల్.ఆర్ పరిధిలోని గృహాలకు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. ఇంజినీరింగ్ అధికారులు తాగు నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దని, నీటి శుద్ధి జరిగే సమయంలో నీటిలో క్లోరిన్ సమపాళ్ళలో ఉన్నది లేనిది తనిఖీ చేయాలన్నారు. ప్రస్తుతం నూతన ప్లాంట్ ద్వారా 25 మిలియన్ లీటర్స్ పర్ డే (ఎంఎల్‌డి) తాగు నీరు సరఫరా అవుతుందని, మరమ్మతులకు లోనైన పాత ప్లాంట్‌ను కూడా మరమ్మతు చేసి వినియోగంలోకి తెస్తే మరో 25 యం.యల్.డి తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యటనలో జిఎంసి ఎస్‌ఈ భాస్కర్, ఈ.ఈ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కో చైర్మన్‌గా గంజి చిరంజీవి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవిని ఆప్కో చైర్మన్‌గా నియమిస్తూ జీవో 8 రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. గతేడాది ఆగస్టులో టీడీపీని వీడి వైసీపీలో చేరిన గంజి చిరంజీవికి ఈ పదవి దక్కింది. వైసీపీలో చేరిన వెంటనే ఆ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు. తాజాగా క్యాబినెట్ హోదా కలిగిన ఆప్కో చైర్మన్‌గా నియామకం జరిగింది. ఇప్పటివరకు చైర్మన్ గా ఉన్న చిల్లపల్లి మోహన్ రావు పదవీ కాలం గత డిసెంబర్ తో ముగిసింది. బుధవారం సీఎం జగన్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకోనున్నట్లుగా తెలిసింది.

గుంటూరు ఛానల్ రూట్‌మ్యాప్‌పై గ్రామసభ

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలన్న రైతుల డిమాండ్ పై ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. భూసేకరణ రూట్ మ్యాప్ గురించి అభ్యంతరాల గురించి రైతులతో గ్రామసభను మంగళవారం డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మెజార్టీ రైతులు సానుకూలత వ్యక్తం చేశారని, కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారని, వాటిని పరిశీలిస్తామని డిప్యూటీ తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో సుందరం అన్నపర్రు గ్రామ రైతులు పాల్గొన్నారు.

సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణ

వివిధ శాఖల అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా రోడ్ల భద్రత కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు వాటిల్లుతున్న ప్రాంతాలను గుర్తించాలని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యల ద్వారా నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లైటింగ్ లేకపోవడం వలన చాలా జంక్షన్లలో ప్రమాదాలు జరుగుతున్నాయని, జిల్లా రవాణా శాఖాధికారి టి.కె.పరంధమరెడ్డి తెలుపగా లైటింగ్ ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జెసి ఎ.శ్యాంప్రసాద్, ఆర్-బి ఈఈ రాజనాయక్, జిల్లా వైద్యాధికారి శోభారాణి, ఆర్టీసీ డిపో మేనేజర్ వీరాస్వామి, రోడ్డుసేఫ్టీ ఎన్జీవో దుర్గ పద్మజ పాల్గొన్నారు.

నిషేధిస్తే వారి జీవితాలేం కావాలి?

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, ఇతర పద్ధతుల్లో నిర్వహణపై తర్ఫీదు ఇవ్వకుండా ఫ్లెక్సీ బ్యానర్లపై ప్రభుత్వం నిషేధం విధిస్తోందని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ మేరకు స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఫ్లెక్సీలపై రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయంతో వీరి కుటుంబాలన్నీ ఏం కావాలని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయాలు చూపే వరకూ నిషేధాన్ని ఆపేయాలని, కొత్త మిషన్ల ఏర్పాటుకు ప్రభుత్వమే బ్యాంకులతో మాట్లాడి రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తొలుత ఫ్లెక్సీ బ్యానర్ ప్రింటింగ్ యంత్రాల యజమానులతో ప్రభుత్వం సమావేశం నిర్వహించి వారి సూచనలు వినాలని, ఇబ్బందులు తెలుసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామ్రాజ్యం

వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి చైతన్య స్రవంతి వృద్ధాశ్రమంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.సామ్రాజ్యం అధ్యక్షత వహించారు. తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమం రక్షణ చట్టం గురించి సామ్రాజ్యంతోపాటు న్యాయవాదులు వివరించారు. ఏమైనా సమస్యలుంటే మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించి సత్వర న్యాయం పొందాలని సూచించారు. అనంతరం వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి వెకటేశ్వరరావును అభినందించారు. కె.చెన్నకేశవరెడ్డి, రమణారెడ్డి, చిరంజీవి, నాగరాజు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం నిర్వహిస్తామని చైర్మన్ ఎస్కె రఫాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ హాలులో జరిగే సమావేశంలో 13 అంశాలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు.

బాలికలు పట్టుదలతో రాణించాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ - జిల్లా వ్యాప్తంగా జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యార్థినులు బాగా చదువుకుని నచ్చిన రంగంలో పట్టుదలతో రాణించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపల్ బాలికల హైస్కూల్లో ఐసిడిఎస్ పీడీ అరుణ, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి జి.శోభారాణి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జి.శోభారాణి మాట్లాడుతూ 0-6 సంవత్సరముల బాలికల లింగ నిష్పత్తి ఎంతో నిస్పృహకు గురి చేస్తోందని, బాలికల సంఖ్యను పెంచడానికి, లింగ నిర్ధారణ పరీక్ష నిరోధక చట్టం పటిష్ట అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అరుణ మాట్లాడుతూ అన్ని రకాల సేవలను ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్నామని, పౌష్టిక ఆహారాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో చంద్రశేఖర్, సిహెచ్ ఉమామహేశ్వరి, ఎంఇఒ జ్యోతి కిరణ్, డాక్టర్ గీతాంజలి, హనుమంతరావు, పద్మజ పాల్గొన్నారు. సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఎం.అనూష మాట్లాడారు. హెచ్‌వి కమలాకుమారి, శాంతకుమారి, సునీత పాల్గొన్నారు. పెదకూరపాడు మండలం తాళ్లూరు జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వరప్రసాద్ మాట్లాడారు. బాలిక విద్య ప్రాధాన్యం, రక్తహీనత తదితర అంశాలను వివరించారు. హెచ్ఎం భూలక్ష్మీ, ఎంపిడిఒ నరసింహారావు, డాక్టర్లు సిరి చందన, వెలుగోండారెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు మున్ని, మాధవి పాల్గొన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎంఎఫ్ జోసెఫ్ మాట్లాడారు. విద్యార్థినులకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ విశ్రాంత చీఫ్ రీజినల్ మేనేజర్ యాదల బాలయ్య ఇంగ్లీష్ డిక్షనరీలను బహూకరించారు. ప్రిన్సిపాల్ పద్మజ, ఎంఇఒ ఎం.శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ టి.లక్ష్మణ్, సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నరాశి, సిస్టర్ డియానా పాల్గొన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేట జెడ్‌పి పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. 75 తాళ్లూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ బాలిక సంరక్షణ, దిశ చట్టం గురించి వివరించారు. తొలుత ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముప్పాళ్ల మండలం మాదలలో ఇరుకుపాలెం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ షేక్ పెద ఇమాంబి ఆధ్వర్యంలో జెడ్‌పి పాఠశాలలో అవగాహన కల్పించారు. ముప్పాళ్ల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ జీవనజ్యోతి ఆధ్వర్యంలో ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాలలో, దమ్మాలపాడు జెడ్‌పి పాఠశాలలో హెల్ఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.బుల్లిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎంలు రమేష్, పార్వతి, మిరియమ్మ అంగన్వాడీలు పాల్గొన్నారు. క్రోసూరులో గుడ్ షెఫర్డ్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. చిలకలూరిపేట పట్టణంలోని పసుమర్రు జెడ్‌పి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా హెచ్ఎం యాసిన్ మాట్లాడారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాలలో హెచ్ఎం కె.సుధ, మండలంలోని పోతవరం కస్తూర్బా పాఠశాలలో ఎంఇఒ కె.లక్ష్మీ మాట్లాడారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రంథాలయానికి పుస్తకాలు సమకూర్చారు. డాక్టర్ పి.వి.సుబ్బారావు, చుక్కా విన్సెంట్ పాల్, డి.బుజ్జిబాబు, జి.యాకోబు, పి.బుల్లిబాబు, రవి, బాజీ, పాఠశాల ప్రత్యేకాధికారి ఆశ్రీఫిన్, అంగన్వాడీలు శైలజ, సయ్యద్ మస్తాన్‌బి పాల్గొన్నారు. రొంపిచర్ల మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు.



నరసరావుపేటలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్



పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో రేపు గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి - నరసరావుపేట

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో గురువారం జాతీయ జెండా ను ఎగురవేస్తామని కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి తెలిపారు. ఈ మేరకు కేంద్రం సభ్యులు బి.వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు. కోటప్పకొండ రోడ్డులో మార్కెట్ యార్డు వెనకవైపు ప్రాంతంలో కేంద్రం నూతన భవనాన్ని నిర్మించనున్నామని, గురువారం నిర్వహించే జెండావిష్కరణలో పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు కె.రామారావు, మస్తాన్‌రావు, ఇ.వెంకటరెడ్డి, కె.జోగిరెడ్డి, ఎ.భాగేశ్వరిదేవి, ఆలీ, ప్రముఖ న్యాయవాది బి.సలీం, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

అంగన్వాడి కేంద్రాల్లో హెల్పర్లుగా పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ జిల్లా కమిటీ సమావేశం స్థానిక కోటప్పకొండ రోడ్డులోని ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెటిల్డాదేవి, జి.మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీల హక్కులను కాపాడేందుకు, న్యాయమైన డిమాండ్ల సాధనకు అంగన్వాడీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఇందులో భాగంగా 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తెచ్చిన ఫేస్ యాప్‌ను ఎత్తివేయాలన్నారు. 2018 నుండి నిలిచిపోయిన బిల్లులు ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సూపర్వైజర్ పోస్టులకు ఎంపికైన అంగన్వాడీ టీచర్ల స్థానంలో హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అయినా స్థానాలు మిగిలితే అప్పుడే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.



ఆర్‌బికె, సచివాలయంలో తనిఖీలు



రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని కాశిపాడు, కంభంపాడులోని రైతు భరోసా కేంద్రాలను గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కె.నాగమల్లేశ్వరరావు, తహసీల్దార్ ఎం.రామచంద్రయ్య, ఎస్ఐ షేక్ సైదులు మంగళవారం సందర్శించారు. రైతులకు అందించే వివిధ పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.శేషుబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయి ప్రసన్నకుమార్, పుట్ట చిన్నబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సచివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి గభనాయక్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కోటేశ్వరరావు మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్పంచ్ వెంకట్రామయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకట్రామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేటలో రూ.2.05 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.కోటి 85 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం ప్రారంభిస్తారని ఎంపిడిఒ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. కార్యక్రమానికి జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా తదితరుల హాజరవుతారని పేర్కొన్నారు.



ఏజెంట్లే ఎల్‌ఐసికి మూలస్తంభాలు

ప్రజాశక్తి - వినుకొండ

ఎల్‌ఐసి ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినోత్సవాన్ని స్థానిక ఎల్‌ఐసి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి బ్రాంచ్ లియాఫి అధ్యక్షులు చెరుకూరి హరనాథ్‌బాబు అధ్యక్షత వహించగాబ్రాంచ్ మేనేజర్ లక్ష్మనాయక్ మాట్లాడారు. ఎల్‌ఐసికి ఏజెంట్లే మూల స్తంభాలని చెప్పారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెద్దారావు, ఎబిఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మరింత మంది ప్రజలకు ఎల్‌ఐసిని చేర్చాలని, తద్వారా ఆర్థికంగానూ ఏజెంట్లు పరిపుష్టం కావాలని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ ఏజెంట్లను సన్మానించారు. కార్యక్రమంలో కోటి రామమూర్తి, కోటేశ్వరరావు, ఏడుకొండలు రెడ్డి, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

అరెస్టుకు జనసేన లీగల్‌సెల్ ఖండన

ప్రజాశక్తి - వినుకొండ : జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అరెస్టు అక్రమమని ఆ పార్టీ లీగల్ సెల్ నాయకులు ఎన్.రమణరావు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. మంత్రి అంబటి రాంబాబు అక్రమాలు, అరాచకాలపై యుద్ధం చేస్తున్నందుకే ఈ అరెస్టులని, వచ్చే ఎన్నికల్లో రాంబాబు తగిన మూల్యం చెల్లించుకుంటారని విమర్శించారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

విద్యార్థి దశ నుండి బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐసిడిఎస్ పెనుమాక సెక్టార్ సూపర్‌వైజర్ రత్న కుమారి అన్నారు. మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం అంగనవాడి టీచర్ల ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాలలో బాలికలతో మానవహారం గా ఏర్పడి, ఆడపిల్లను చదివిద్దాం. ఆడపిల్లను ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వడి టీచర్లు శోభారాణి, ఉదయలక్ష్మి, వెంకటరమణ, దయామని, కనకమ్మ, రోజా రమణి, ప్రమీల, డ్వాక్రా ఎనిమేటర్ నల్లపూస పార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు బొక్క నాగేశ్వరరావు, ఆశబి తదితరులు పాల్గొన్నారు. **తుళ్లూరు :** జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకొని గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంధ సేవా సంస్థ,హ్యూమన్ రైట్స్ ప్రాజెక్టు అధ్వర్యంలో బాలల హక్కుల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.స్థానిక పోలీస్ స్టేషన్‌లో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఇన్చార్జ్ సిస్టర్ లత,తుళ్ళూరు సిఐ షేక్ సుల్తాన్ బాషా పోస్టర్‌ను ఆవిష్కరించారు.**తెనాలి:** స్థానిక బోస్‌రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల్లో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. సిడిపివో గీతాంజలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిణి బి.మనోరంజని ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత ఎన్‌సిసి క్యాడెట్స్, విద్యార్థులతో కలిసి కళాశాల సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది మానవహారంగా ఏర్పడ్డారు.**పెదనందిపాడు:** బాలికా సాధికారిత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు పేర్కొన్నారు. కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలక్ష బాలికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. **పెదనందిపాడు రూరల్:** పాలపర్రులోని శ్రీ నరసింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఏర్పాటు చేసిన బాలికల అవగాహన సదస్సులో సిడిపిఓ సుజాత దేవి పాల్గొన్నారు. బాలికలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగేలా అంగన్వాడీలు కృషి చేయాలన్నారు. అనంతరం బాలికలకు డిబేట్ టు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వరసగా ప్రథమ బహుమతులను సాధించిన కె. వర్షిత, ఎం. కీర్తి , కె. కావ్యలకు సుజాతా దేవి బహుమతులను అందజేశారు .**అమరావతి:** సమాజంలో బాలికలు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్య అవసరమని విశ్రాంత ఉపాధ్యాయులు ఎంఎఫ్ జోసెఫ్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ విశ్రాంత చీఫ్ రీజినల్ మేనేజర్ యాదల బాలయ్య తన సొంత నిధులతో ఇంగ్లీష్ డిక్షనరీలను విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పద్మజ అధ్యక్షత వహించారు.



కుంచనపల్లి పాఠశాలలో బాలికల మానవహారం

కొల్లిపర :అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడపిల్లలకు సామాజిక మాంధ్యాల వినియోగం పోషకాహార సమతుల్యత అంశాలపై వ్యాసరచన డిబేట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ బహుమతులను ప్రధానం చేశారు. ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు నాగమణి ,మహిళా పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్ :** బాలికలు అన్ని రంగాలలో చైతన్యంతో ముందుకు రావాలని పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్య కుమారి అన్నారు. ఆమె బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కోరారు.

ఆలపాటి సుబ్బా రాయుడు గర్ల్స్ హై స్కూల్‌లో బాలికలకు వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు, ర్యాలీ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు బహూకరించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ, జి.శేషమ్మ, జి.లక్ష్మీ పద్మావతి, హై స్కూల్ హెచ్‌ఎం ఎం. జ్యోతిర్మయి, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త జిఎంవి ప్రసాద్‌రావ్

చిరుధాన్యాలతో ఎంతో మేలు

ప్రజాశక్తి తెనాలి

చిరుధాన్యాల సాగు తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, ఎక్కువ లాభాలుంటాయని లాంఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ జిఎంవి ప్రసాద్‌రావ్ చెప్పారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రూరల్ గ్రామం బుర్రిపాలెం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి జి. ప్రేమ సాగర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లాం ఫారం శాస్త్రవేత్త డాక్టర్ జి ఎం వర ప్రసాద్‌రావు మాట్లాడుతూ సజ్జలు, జొన్నలు, రాగులు, సామలు, కొర్రలు వంటి చిరుదాన్యాల సాగుకు నీటి వినియోగం తక్కువన్నారు. అలాగే సాగు ఖర్చులు, పెట్టుబడి స్వల్పమన్నారు. జిల్లా వనరుల కేంద్రం డిడిఏ రామాంజనేయులు మాట్లాడుతూ సాగులో ఎరువులు యాజమాన్యం పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ శ్రీహరి, ఎంఈఓ మోహన్, రైతు భరోసా కేంద్రం విఎఎ పాల్గొన్నారు.

ఫేషియల్ అటెండెన్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి -తెనాలి: పారిశుధ్య కార్మికులకు ఫేషియల్ అటెండెన్స్ నుంచి మినహాయింపు నివ్వాలని సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి కమిషనర్ ఎం. జస్వంత్ రావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం హుస్సేన్ వలి మాట్లాడుతూ కార్మికులు పని ప్రాంతం నుండి వచ్చి మస్టర్ పాయింట్లో అటెండెన్స్ వేయాల్సి వస్తుందని, రెండు పూట్ల అదే విధంగా అటెండెన్స్ నమోదు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గురువారం, ఆదివారం ఒక పూట మాత్రమే పనిచేయించే వారన్నారు. ఫేషియల్ అటెండెన్స్



కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

నేపథ్యంలో సాయంత్రం కూడా హాజరు కావాల్సి వస్తుందని, అలా కాకుండా పూర్తిగా సెలవు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు, మరియమ్మ, వెంకటేశ్వర్లు, సుధాకర్, పి విజయలక్ష్మి పాల్గొన్నారు

రంగ స్థల నటుడు కుటుంబరావుకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలి: స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం



కుటుంబరావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

ఎన్టీఆర్ నటించిన అక్బర్ సలీం అనార్కలి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారుని సత్కారాలలో భాగంగా ప్రముఖ యోగా గురువు, రంగస్థల నటుడు పండూరి కుటుంబరావును ఉత్సవ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో బి. రామ్మూర్తి, కనగాల శ్రీనివాసరావు, ఉరిటి శ్రీనివాసరావు, బి.రాంబాబు, ఎస్.సాంబశివరావు, పి.పోతు రాజు, ఎం.రాఘవరావు, జగన్, డి.భవాని పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి

ప్రజాశక్తి -తెనాలి: స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి సభ నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు టి.హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత రవి చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రవి రాజకీయ ప్రస్థానం టిడిపి ఆవిర్భావంతోనే ప్రారంభమైందన్నారు. పార్టీకి విదేయుడిగా పనిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన సతీమణి సునీత, తనయుడు పరిటాల శ్రీరామ్ పార్టీకి, ప్రజలకు అండగా ఉన్నారన్నారు. నాయకులు కె.ఏడుకొండలు, ఎ. వెంకటేశ్వరరావు, ఎస్.నాగేశ్వరరావు, ప్రణీత్, లు పాల్గొన్నారు.

స.హ.చట్టం కేంద్ర కార్యాలయంలో మరుగుదొడ్లు లేవు!

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర సమాచార హక్కు చట్టం కేంద్ర కార్యలయంలో పబ్లిక్ టాయిల్‌ట్స్ లేకపోవడంతో వివిధ సమస్యలతో వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ ఆర్‌టిఐ కేంద్ర కార్యాలయానికి అటు విశాఖపట్నం నుంచి ఇటు అనంతపురం వరకు తదితర ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వస్తుంటారు. అయితే ఈ కార్యాలయం ఊరికి దూరంగా ఉండటంతో ఆ భవనాన్ని వెతుకుంటూ వెళ్తారు. అక్కడకు వెళ్లిన తర్వాత మూత్ర విసర్జనకు మరుగుదొడ్ల కోసం వెతికితే అంత భవనంలో పబ్లిక్ టాయిలెట్స్ ఎక్కడా లేవు. దీంతో అక్కడికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. టాయిలెట్స్ ఎక్కడున్నాయి అని అంటెండర్‌ని అడిగితే రోడ్డు మీదకు వెళ్లండని చెబుతున్నారు. గట్టిగా అడిగితె ఎదో అధికారి రూమ్ చూపించి అక్కడికి వెళ్లండి అని సమాదానం చెబుతున్నారు.నాలుగైదు అంతస్తులతో ఉన్న భవనంలో ఆర్‌టిఐ కేంద్ర కార్యాలయం ఉంది.దీని అద్దె షుమారు 25-30 లక్షలు వరకు ఉంటుంది. అన్ని లక్షలు ప్రజాధనం ఖర్చుపెడుతున్న భవనంలో పబ్లిక్ మూత్ర శాలలు లేకపోవడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అమరావతిలో ఒక అసెంబ్లీ భవనం , హైకోర్టు , సెక్రటేరియట్ , శాసనసభలు తప్ప , మిగిలిన కార్యాలయాలు అన్ని బయట అద్దెభవనాల్లోనే ఉన్నాయి. సిసిఎల్‌ఏ భవనం అద్దెభవనం, కర్నూలులో లోకయుక్త కార్యాలయం అద్దె భవనంలోనే ఉన్నాయి. . నెలకు కొట్ల రూపాయల అద్దె రూపంలో ప్రభుత్వం చెల్లిస్తుంది. అమరావతిలోని అన్నిభవనాలూ ఖాళీగా ఉండగా ఈ భవనాలకు ఎందుకు అద్దె చెల్లించాలని పలువురు



ప్రశ్నిస్తున్నారు. వాటికి కొంచెం ఖర్చుపెడితే , అద్దెభవనాలు అవసరం ఉండదుకదా అంటున్నారు. కనీసం 60-70 మంది సలహాదారుల్లో ఒక్కరు కూడా ఈ సలహా ఇవ్వలేదా అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజలకు అన్నిరకాలుగా ఉపయోగపడే అమరావతి భవనాలను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి అన్నిరకాల ఉపయోగం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మండలంలోని కాజాలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆవరణంలో సంఘం డైరీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ పశు వైద్యులు డాక్టర్ కె ప్రసాద్, డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు పాల్గొని వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని సంఘ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. 120కు పైగా గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు బిఎంసి ఇంచార్జ్ టి.ఆనందరావు, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ఏ.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ సూపర్‌వైజర్ ఏ. లక్ష్మీనారాయణ, సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి. శ్రీనివాసరెడ్డి, యు. శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

డ్రైవర్‌లు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రతి వాహన డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని మంగళగిరి రవాణా శాఖ అధికారి విజయ సారథి అన్నారు.మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా మంగళగిరి రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది సామిరెడ్డి, వెంకట్, ఆటో యూనియన్ నాయకులు జి శ్రీను, ఎస్.కె కాసిం, జాన్ సైదా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం

ప్రజాశక్తి-తెనాలి: ఈనెల 26 నుంచి పట్టణంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లపై నిషేదం అమలు చేస్తున్నట్లు కమిషనర్ ఎం.జస్వంతరావు మంగళవారం తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సంబంధిత వ్యక్తులు తక్షణమే తొలగించాలని, లేని పక్షంలో మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగింపచేసి, సంబంధిత వ్యక్తుల నుంచి అపరాద రుసుం వసూలు చేస్తామన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్ల నిషేదంపై గతేడాది నవంబర్ 30న జరిగిన కౌన్సిల్ తీర్మానంలో ఆమోదం పొందినట్లు చెప్పారు. అలాగే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌పై నిషేదాన్ని ప్రజలు పాటించాలన్నారు. 120 మైక్రానుల మందం కంటే తక్కువ ఉన్న కవర్లపై నిషేదం అమలౌతోందన్నారు.



ధర్మ సదస్సు

ప్రజాశక్తి -తాడేపల్లి: సీతానగరంలోని జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టులో మంగళవారం సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహోబిలం జీయర్ స్వామితో పాటు ధార్మికి సంస్థకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సభ్యులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి -తాడేపల్లి: సీతానగరంలోని రాష్ట్ర దేవాదాయ పాలన సంస్థ కార్యాలయంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల చైర్మన్లు, ధర్మకర్తల మండలి సభ్యులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు జె.శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. ఆలయ ధర్మకర్తలు, ఇఒలు, అర్చకులతో ఆయా సమస్యలపై చర్చించారు. అర్చకులకు వంశపారంపర్య హక్కులు కల్పించడంతో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం వంద శాతం రీయంబర్స్‌మెంట్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీత డైరెక్టర్ బి.రామచంద్రరావు, ట్రైనింగ్ అకాడమి డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తి పాల్గొన్నారు.

కిట్స్ అధ్యాపకురాలి పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని విడుదల చేస్తున్న కోయి సుబ్బారావు

ప్రజాశక్తి-గుంటూరు : కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి, సైన్స్ అండ్ హ్యుమానిటీస్‌లోని ఫిజిక్స్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ కళ్యాణి తోట ఆర్కే పబ్లికేషన్స్‌లో ఫిజిక్స్ ఫర్ ఇంజినీర్స్-2 విత్ ఐఎస్‌బిఎన్ 978-93-95331-69-2తో పుస్తకం రాశారు. డాక్టర్ కళ్యాణి రాసిన పుస్తకాన్ని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఆమె ఇప్పటి దాకా 4 ఇంటర్నేషనల్ జర్నల్స్ ప్రచురించారని, 3 ఇండియన్ పేటెంట్ పబ్లికేషన్లు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. డాక్టర్ కళ్యాణిని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, విభాగాధిపతి ఎం.బసవేశ్వరరావు అభినందించారు.



కాసరనేని సదాశివరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శివాజీ, రాయపాటి తదితరులు

డాక్టర్ సదాశివరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-గుంటూరు : విద్య, వైద్య రంగంలో డాక్టర్ కాసరనేని సదాశివరావు సేవలు చిరస్మరణీయమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో సదాశివరావు శతజయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ వైద్యరంగంలో దేశంలోనే గొప్ప శస్త్ర చికిత్సా నిపుణులుగా పేరు కలిగి కీర్తి ప్రతిష్టలు పొందటమే కాకుండా, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు, పేద వారికి వైద్యసేవలు అందించి, తన సేవా నిరతి చాటుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి సదాశివరావు అని అన్నారు. పివి శంకరరావు, పాతూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ వద్దకు వచ్చే రోగులకు నిస్వార్ధంగా సేవ చేయటమే తనకు ఇచ్చే గురుదక్షిణ అని తన శిష్యులకు సూచించే వారన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాగార్జునా ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించటంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీష్ మద్దినేని, పాలక మండలి సభ్యులు చుక్కపల్లి రమేష్, డాక్టర్ పి.గోపిచంద్, డాక్టర్ కాసరనేని సదాశివరావు మనుమడు కృష్ణవర్ధన్, శతజయంతి వేడుకల కమిటీ సభ్యులు నూతలపాటి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్ధులతో డైరెక్టర్

చిత్రలేఖన పోటీల్లో సుమేధ విద్యార్ధుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్ధులు జాతీయ స్థాయిలో రెయిన్‌బో ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో 29 బంగారు, 24 వెండి, 13 క్యాంస పతకాలతో మొత్తం 66 బహుమతులు గెలుపొందారని జిల్లా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సుమేధ నుండి అత్యధిక మంది విద్యార్ధులు పాల్గొనేలా ప్రోత్సహించినందుకు డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డిని కళారత్న అవార్డుతో అభినందించారు. గెలుపొందిన విద్యార్ధులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందచేశారు. కార్యక్రమంలో విద్యార్ధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్ధినులతో ప్రిన్సిపాల్ తదితరులు

ఐఎల్‌ఎంకు సెయింట్ ఆన్స్ విద్యార్ధినులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మంగళవారం బెంగుళూరుకు చెందిన ఐఎల్‌ఎం సంస్థ యుజి, పిజి విద్యార్ధులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఐఎల్‌ఎం సిఇఒ రోనీల్ కాల్‌రో, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గౌస్‌పాషా విద్యార్థినులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 157 మంది విద్యార్ధులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 63 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని ప్రిన్సిపాల్‌తోపాటు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి తదితరులు అభినందించారు.

విజయవాడ ఎంబివికెలో

30న వృత్తిదారుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్‌ల కేటాయించిన నిధులు వృత్తిదారుల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చుచేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి పి బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి దారుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతు 30వ తేదీన విజయవాడ ఎంబివికెలో జరగనున్న రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఆయన కోరారు. మంగళవారం సత్తెనపల్లి పుతుంబాక భవన్‌లో సంఘం విస్తృత సమావేశం చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ సభ్యులు కంచర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతు చేతివృత్తుల నుండి వృత్తి దారులను దూరం చేసి కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాన్నాలున్నాయని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పథకాన్ని, రాష్ట్రీయ వికాస్ పథకం, బీమా యోజన పథకాలను రద్దు చేసిందని, బడ్జెట్ నిధుల కేటాయింపులో కూడా కోతలు విధిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చేనేత, కల్లుగీత, గొర్రెల మేకల పెంపకం దారుల, కుమ్మరి, మేదర, మత్స్య, రజక, వడ్రంగి, దర్జీ, కంచర, స్వర్ణ, శిల్ప, క్షీర, వడ్డెర, గోండ్ల, అలంకారి, పూసల, బత్రాజులు, దూదేకులు, వాల్మీకి బోయ, వంటి వృత్తిదారులు దాదాపు కోటి 70 లక్షల మంది వివిధ చేతి వత్తులపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 56 రకాల చేతిదారులకు అభివద్ధి-సంక్షేమ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు గొప్పగా ప్రకటించి విధివిధానాలు రూపొందించకుండా, నిధులు విడుదల చేయకుండా కేవలం కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించి వారికి రాజకీయ ఉపాధి కల్పించి బిసి తరగతులను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. చేదోడు పథకానికి సహాయ పడకుండా రుణాలు మంజూరు చేయకుండానే రెండు సంవత్సరాలు కాలం ముగిసిందని అన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కి రూ.35 వేల కోట్ల నిధులను కేటాయించి ఆ నిధులు కూడా ఇతర ప్రయోజనాలకు మళ్లించి అన్యాయం చేశారన్నారు. ఈ నేపథ్యంలో పాలకులు అనుసరిస్తున్న మోసపూరిత చర్యలను ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వత్తిదారులందరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక రక్షణ ప్రమాద బీమా అమలు, సబ్సిడీలతో కూడిన రుణాలు మంజూరు తదితర అంశాలు కోరుతూ ఈనెల 30న ఆంధ్రప్రదేశ్ చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ రాఘవయ్య పార్కు ఎదురుగా ఉన్న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చేతి వత్తిదారుల రాష్ట్ర సదస్సుకు వత్తిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా శివ దుర్గారావు, అనుముల వీర బ్రహ్మం, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, గుంటుపల్లి బాలకష్ణ మర్రిబోయిన నాగార్జునలు పాల్గొన్నారు.



సదస్సు ప్రచార కరపత్రం ఆవిష్కరిస్తున్న బాలకృష్ణ తదితరులు

తుళ్లూరులో ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాష్ట్ర బడ్జెట్ లో చేతివత్తిదారుల అభివద్ధి- సంక్షేమం నిమిత్తం కేటాయించిన నిధులను వారి అభివద్ధి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని, సబ్సిడీ తో కూడిన రుణ సౌకర్యం కల్పించాలని, రజక వత్తి దారుల పై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులు,అత్యాచారాల నివారణకు'రజకుల సామాజిక రక్షణ చట్టం..'ను తక్షణమే ఏర్పాటు చేయాలని రజక వత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం 30న ఎంబివికెలో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. సదస్సు ను జయప్రదం కోరుతూ మంగళవారం అమరావతి రాజధాని ప్రాంతం లోని తుళ్లూరు, రాయపూడి, వెలగపూడి, మందడం, క్రిష్టాయపాలెం, పెనుమాక, ఎర్ర బాలెం తదితర గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బొజ్జా సుబ్బారావు, కంకణంపాటి వెంకటేశ్వరరావు, శివయ్య, సాంబశివరావు, లక్ష్మి, గోపి, కృష్ణ, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

విజయవాడ రమేష్ ఆస్పత్రి ఆధ్వర్యంలో

రేపటి నుంచి ఇండో బ్రిటీష్ ఆసుపత్రిలో వైద్యసేవలు

దేశంలోనే మొదటిసారిగా క్లౌడ్‌డాక్స్‌తో అనుసంధానం - అంతర్జాతీయ స్థాయి మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని ఇండోబ్రిటీష్ హాస్పటల్‌లో గుండె జబ్బుల ప్రత్యేక వైద్య విభాగం ఈ నెల 26వ తేదీన ప్రారంభించనున్నట్లు డాక్టర్ రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలిపారు. ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా ఇండో బ్రిటీష్ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో క్లౌడ్ డాక్స్ (టెలి ఐసియు)కు అనుసంధానం చేయడం ద్వారా 24 గంటలూ రోగులు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉంటారన్నారు. ఇక్కడ 50 పడకలతో అంతర్జాతీయ స్థాయి మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్, అత్యాధునిక క్యాత్‌ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ పి.వి.ఎస్. శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కార్డియాలజిస్టు డాక్టర్ షహనాజ్, ఎలక్ట్రోఫిజియాలజిస్టు డాక్టర్ చంద్రమౌళి, చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి ప్రకాష్, డాక్టర్ వాసుదేవ్, సీనియర్ గుండె శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ జయరాంపాయ్, డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ భరత్ సిద్దార్థలతో కూడిన వైద్య బృందం ఉంటుందన్నారు. హార్ట్ ఎటాక్, స్టెంట్ యాంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ, వాల్వ్ మార్పిడి సర్జరీ, ఫేస్‌మేకర్, రేడియో ఫ్రీక్వెన్సీ, అబ్లేషన్, హార్టు ఫెయిల్యూర్‌కు సీఆర్‌డి, చిన్న పిల్లల గుండె జబ్బులకు వైద్య బృందం వైద్య సేవలందిస్తుందని తెలిపారు. ఇన్సూరెన్స్ పేషెంట్లతో పాటు కార్పొరేట్ రంగ ఉద్యోగులకు, డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టు హెల్త్ స్కీమ్ లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని పేదలకు ఆరోగ్యభాగ్యం స్కీంలో రాయితీతో కూడిన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. రమేష్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో విజయవంతంగా 19 వేల యాంజియోప్లాస్టీ బైపాస్ సర్జరీ చిన్నపిల్లల గుండె చికిత్సలు, ఫేస్‌మేకర్‌లు నిర్వహించామన్నారు. 26వ తేదీ ఉదయం 11 గంటలకు రమేష్ హాస్పటల్స్ చైర్మన్ ఎం.ఎస్.రామమోహనరావు చేతుల మీదుగా వైద్య విభాగాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎం.సి.దాస్, కార్డియాలజిస్టు డాక్టర్ షహనాజ్ పలువురు పాల్గొన్నారు.



సూట్స్‌కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు : సూట్స్‌కేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని ర్యాపిడో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మెడికల్ క్యాంపును సూట్స్‌కేర్ నెట్‌వర్క్ అకడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కొత్తమాసు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ దినేష్ విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి జీవితం ఉరుకుల పరుగుల మయం అయ్యిందని, ఎవరూ వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించట్లేదన్నారు. గుంటూరు రాపిడో బైక్ ట్యాక్సీ మేనేజర్ రాజీవ్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ వంటి రోగాల బారిన పడుతున్నారని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవటం ద్వారా వాటిని నియంత్రించుకోవచ్చన్నారు. సూట్స్‌కేర్ నెట్‌వర్క్ ఐసిఈ ప్రాజెక్ట్ డైరెక్టర్ లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ దేశంలో అందుబాటు ధరల్లో ఆరోగ్యాన్ని తీసుకురావాలని సూట్స్‌కేర్ గత 9 సంవత్సరాలుగా కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సూట్స్ నెట్‌వర్క్ వైద్యులు లోకేష్, కార్తీక్, భారతి, నిహారిక, రాపిడో, బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఆనంద్, సందీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు